పెన్ పవర్
రాయలసీమ
తిరుపతి । చిత్తూరు । అన్నమయ్య । వై.ఎస్.ఆర్ కడప । నంద్యాల । కర్నూలు । అనంతపురం

# కార్గిల్ విజయ దివస్ నిర్వహించిన పిపిఎస్ మరియు మాజీ సైనికోద్యోగులు





**పలమనేరు జూలై 26,(పెన్ పవర్):**కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్ కుట్రలను దురాక్రమణకు తెరదించిన మన సైనికుల సేవలను శ్లాఘిస్తో స్థానిక ఎన్జీఓ నుండి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. 1999వ సంవత్సరంలో పాకిస్తాన్ తో జరిగిన కార్గిల్ యుద్ధంలో మన భారత సైనికులు సాధించిన విజయ దినోత్సవం సందర్భంగా మన భారత సైనికులను అభినందిస్తూ కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన సైనికులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ కొవ్వొత్తి ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీలో పలమనేరు పరిరక్షణ సమితి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం , కార్యదర్శి నరసింహులు,ఏపీ ఎన్జీజీవో సంఘం అధ్యక్షులు ఆనంద బాబు,మాజీ సైనికుల అధ్యక్షులు పయని మరియు పలమనేరు పరిరక్షణ సమితి సభ్యులు,మాజీ సైనికులు,ప్రజలు ఇందులో పాల్గొన్నారు.

# పెన్ పవర్ వార్తకు స్పందన





**తాళ్ళపూడి, పెన్ పవర్, జులై 26:** అన్నదేవరపేట బీసీ కాలనీలోని సెంటర్ 8 అంగన్వాడీ ప్రీ స్కూల్లో పిల్లలకి ఇచ్చే గుడ్లు కుళ్లిపోయి రావటం జరిగిందని పెన్ పవర్ దిన పత్రికలో శుక్రవారం ప్రచురించడం జరిగింది. ఈ వార్తపై స్పందించిన సీడీపీఓ మమ్మీ ఆదేశాల మేరకు సూపర్వైజర్ భాగ్య కుమారి అంగన్వాడీ ప్రీ స్కూల్లోని కుళ్ళిన గుడ్లను పరిశీలించారు. తనిఖీల్లో భాగంగా సెంటర్ పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, 7 నెలల నుండి 3 సంవత్సరాల లోపు పిల్లలకు పంపిణీ చేసిన గుడ్లు భాగానే ఉన్నాయని, అందరికి ఇవ్వగా మిగిలిన అట్టలో 30 గుడ్లు పాడైనట్లు గుర్తించడం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలో కాంట్రాక్టర్ ని పిలిపించి వెను వెంటనే కుళ్ళిన గుడ్లను రీప్లేస్ చేయాలని, ఇలాంటివి మరలా పునరావృతం కాకుండా చూసుకోవాలి నోటీస్ జారీ చేయడం జరిగిందని సీడీపీఓ మమ్మీ తెలియజేశారు. అదేవిధంగా స్థానిక యువ నాయకులు అల్లూరి విక్రమాదిత్య పిల్లలకు పంపిణీ చేసే గుడ్ల విషయంలో జాగ్రత్తగా లేకపోతే, పై అధికారులకు తెలిపి కాంట్రాక్టు క్యాన్సిల్ చేయడం జరుగుతుందని కాంట్రాక్టర్ కు సూచించారు. మళ్ళీ ఇటువంటివి పునరావృతం కావని తెలిపారు.

# ఇసుక లోడింగ్ ఛార్జ్ 20 రూ, పెంపుకి కమిటీ ఆమోదం





**అమలాపురం, పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్ జూలై 26:** కపిలేశ్వరపురం ఇసుక స్టాక్ యార్డ్ రోడ్డుకు దిగువన లోతుగా ఇరుకుగా మట్టితో ఉండడంతో ప్రతిరోజు కొబ్బరి ఆకులతో దారి వేయడం మూలంగా లోడింగ్ ఛార్జ్ 20 రూపాయలు పెంచడానికి జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఆమోదముద్ర వేసిందని జిల్లా కలెక్టర్ , జిల్లా ఇసుక కమిటీ అధ్యక్షులు ఆర్ మహేష్ కుమార్ ప్రకటించారు. శుక్రవారం జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వ హించారు. జిల్లా వ్యాప్తంగా 6 స్టాక్ యార్డులలో ఇసుక పరిమాణం సరఫరా ఆన్లైన్ డిజిటలైజేషన్ ప్రక్రియ నిర్వహణ, అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని ఫిర్యా దులపై విచారణ డి-సిల్టేషన్ పాయింట్లు ఎంపిక, ఒక వ్యక్తికి ఆధార్ కార్డు పై రోజువారి 20 మెట్రిక్ టన్నులు ఇసుక సరఫరా అంశాలపై సమీక్షిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సరాసరి ఒక్కొక్క స్టాక్ యార్డ్ నుండి ఎన్ని వాహనాలు లో ఇసుక తరలి స్తున్నది ఏ మేరకు స్టాక్ యా ర్డులలో ఇసుక నిల్వలు ఉన్నాయి అనే వివ రాలను ఆర్డీవో లను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక వ్యక్తికి ఆధార్ కార్డు పై రోజువారి కేవలం 20 మెట్రిక్ టన్నులు మాత్రమే ఇసుకను సరఫరా చేయాలని ఆదేశించారు. 20 మెట్రిక్ టన్నులకు మించి సరఫరా కాకుండా పటిష్ట మైన పర్యవేక్షణ వ్యవస్థను ఆర్డీవోలు అమలు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా నూతనంగా డీసిల్టేషన్ పాయింట్లు 21 నీ ఎంపిక చేయడం జరిగిందని, వీటికి అన్ని విధాల అనువైన స్టాక్ యాడ్ లను రోడ్డుకు సమీపంలో ఎంపిక చేయాలని ఆర్డీవోలను ఆదేశిం చారు. ఈ 21 పాయింట్లు నుండి మత్స్యకార సొసైటీల వారు బోట్ల ద్వారా ఇసు కను మాన్యువల్ గా త్రవ్వకాలు నిర్వహించి స్టాక్ యార్డులకు తరలిం చడం జరుగుతుందన్నారు. జల వనరుల శాఖ అధికారులు 21 రీచు లకు జియో కోఆర్డినేట్స్ రూపొందిం చి కాలుష్య నియంత్రణ మండలి కార్యనిర్వాహక ఇంజనీర్ వారికి సమర్పించాలన్నారు. ఈ ప్రక్రియలో కోస్టల్ రీజియన్ జోన్ నిబంధనలు తప్పని సరిగా ఆచరించాలన్నారు. జిల్లా రవాణా శాఖ అధికారులు స్టాక్ యార్డులలో ఇసుక లోడైన పిదప వాటరింగ్, తార్పాలిన్లు ఏర్పాటు చర్యలు తప్పనిసరిగా వాహన దారులు పాటించేలా చర్యలు గైకొని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా చూడాలన్నారు అధికారుల రూపొందించిన రవాణా చార్జీల ముసాయిదాయి పై మరొక సారి ఇసుక బల్క్ వినియోగదా రులు రవాణా ఏజెన్సీల ప్రతిని ధులతో రవాణా చార్జీలు విషయమై చర్చించి నిర్దిష్టమైన ధరలను నిర్దేశిం చాలని సూచించారు. తదుపరి కమిటీ సమా వేశంలో రవాణా ధరల పట్టిక పై ఆమోదం తెలపడం జరుగుతుం దన్నారు. ఆర్డీవోలు డిఎస్పీలు స్టాక్ యాడ్లు వద్ద

# మిరామియాకోడు ముంపు ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ నాగరాణి





**పోడూరు, పెన్ పవర్, జులై -26:**భీమవరం పట్టణంలోని మెంటే వారి తోట రెండో వార్డులో మిరామియాకోడు ముంపు ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు మిరామియా కోడు ఏటా కురిసే భారీ వర్షాలు, వరదలు కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం కావడంతో ముంపునకు గురవుతుందన్నారు. చిన్న పిల్లలు డ్రెయిన్ లో పడి ప్రమాదాలకు గురవుతున్నారని వాపోయారు. ఈ ప్రమాద బారి నుండి కాపాడాలని కలెక్టర్ వద్ద స్థానికులు విన్నవించారు. కలెక్టర్ స్పందించి డ్రెయిన్ పై రక్షణ గోడ నిర్మించేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ అధికారులకు ఆదేశించారు.




# బాధితులను ఆదుకోవడమే మానవత్వం: కలెక్టర్ నాగరాణి

వివేకానంద సేవా సమితి సహకారంతో 250 మంది సాయం

**పోడూరు,. పెన్ పవర్, జులై -26:**కష్టకాలంలో ఉన్న పేద, మధ్యతరగతి బాధితులను ఆదుకోవడమే మానవత్వం అని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. భీమవరం స్థానిక మెంటేవారితోట 2వ వార్డులో అధిక వర్షాల కారణంగాముంపునకు గురైన బాధితులకు శ్రీ విజ్ఞానవేదిక ఆధ్వర్యంలో వివేకానంద సేవా సమితి సహకారంతో రగ్గులు, పుస్తకాలు, గ్లాస్ లను జిల్లా కలెక్టరు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ వరద కారణంగా ముంపునకు గురై స్థానిక పేద, మధ్య తరగతి ప్రజల జీవనం కష్టంగా మారిందన్నారు. ఈ తరుణంలో సాయి మన్నించి అండగా నిలవడం ఆదుకోవడం మానవత్వానికి నిదర్శనం స్పష్టం చేశారు. 10 ఏళ్లుగా వివేకానంద సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని, అందరికీ ఆదర్శనీయం అన్నారు. భవిష్యత్తులో మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్, కార్యక్రమ నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ 250 మంది ముంపు బాధితులకు వివేకానంద సేవా సమితి సౌజన్యంతో రగ్గులు, 66 మంది చిన్నారులకు గ్లాస్ లు, పుస్తకాలు బిస్కెట్స్ పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె.శ్రీనివాసులు రాజు, సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు వేగిరాజు శివవర్మ, నారాయణరాజు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనరు చెరుకవాడ రంగసాయి, సభ్యులు కంతేటీ వెంకట రాజు, నందమూరి రాజేష్, వబిలిశెట్టి రామకృష్ణ, విఆర్వో అడపా శ్యామ్, ఆర్టీసీ మాజీ రీజనల్ చైర్మన్ మెంటే పార్థసారథి, ఎఎంసి మాజీ చైర్మన్ కోళ్ల నాగేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు ఎద్దు ఏసు పాదం, మెంటే గోపి, స్థానిక నాయకులు మెంటే మనోజ్, తోట సురేష్, బాతు నరేష్, వినుకొండ రాంబాబు, నక్క బెనర్జీ బాబు, తదితరులు పాల్గొన్నారు.